క్లుప్తంగా

'ఫ్యామిలీ డాక్టర్'ను వినియోగించుకోండి



104లో రోగికి ఈసీజీ పరీక్ష చేయడాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ సూర్యనారాయణ

వేపాడ: 'ఫ్యామిలీ డాక్టర్'సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ సూర్యనారాయణ సూచించారు. బొద్దాం పీహెచ్సీ పరిధి పెదకృష్ణరాజపురంలో మంగళవారం నిర్వహించిన 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించారు. డాక్టర్ సతీష్ కుమార్, 104 వైద్యసిబ్బంది శిబిరం ,104లో రోగులకు అందించిన సేవలను ఆయన పరిశీలించారు. 45 మందికి వైద్య సేవలు అందించామని వైద్యాధికారి తెలిపారు.

నోట్ పుస్తకాల వితరణ



విద్యార్థులకు నోట్‌పుస్తకాలు అందజేస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు, గ్రామపెద్దలు

వేపాడ: దబ్బిరాజుపేట ప్రాథమిక పాఠశాలకు ఆ స్కూల్ హెచ్ఎం ఆర్.శంకరరావు కుమార్తె సత్యప్రియాంక రూ.10 వేల విలువైన నోట్ పుస్తకాలు సమకూర్చారు. వీటిని విద్యార్థులకు ఎంఈఓ బాలభాస్కరావు, గ్రామపెద్దలు దండుసత్తిబాబు, చామంతుల గంగాధర్, ఉపాధ్యాయులు మంగళవారం పంపిణీ చేశారు. సత్యప్రియాంక ఐటీసీఎల్ మేనేజర్ అయిన నేపథ్యంలో నోట్ పుస్తకాలు వితరణ చేశారని హెచ్ఎం చెప్పారు.

ఆక్రమణల పరిశీలన



ఆక్రమణలను పరిశీలిస్తున్న తహసీల్దార్ గురుమూర్తి

దత్తిరాజేరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీని ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఆక్రమణలపై తహసీల్దార్ గురుమూర్తికి వైద్యాధికారి ఆనంద్‌కుమార్ ఫిర్యాదు చేశారు. దీంతో ఆ స్థలాన్ని తహసీల్దార్ మంగళవారం పరిశీలించారు. ఆక్రమణదారులతో మాట్లాడి నిర్మాణాలు చేపట్టకుండా నిలిపివేయించామని తహసీల్దార్ చెప్పారు.

వరి విత్తనాల పంపిణీ



భీమాళిలో రైతులకు విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు

లక్కవరపుకోట: మండలంలోని లచ్చింపేట, భీమాళి గ్రామాల్లో రైతులకు ఖరీఫ్ వరి విత్తనాలను రాయితీపై ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాల కోసం గతంలో రైతులు మండల కేంద్రాల్లోని వ్యవసాయ కార్యాలయాలకు వెళ్లి పడిగాపులు కాయాల్సి వచ్చేదని, నేడు విత్తనాలు, ఎరువులు,గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుతున్నాయని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను అన్న దాతలు సద్వినియోగించుకోవాలని సూచించారు. సర్పంచ్ కొయ్యాన కృష్ణ, ఎంపీటీసీలు యడ్ల కిశోర్, భూమిరెడ్డి స్వామినాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు గణేష్, రామారావు, ఏఓ స్వాతికుమారి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇష్టానుసారం వాహనాలు నిలిపితే చర్యలు

బొండపల్లి: జాతీయ రహదారి -26కు ఇరువైపులా ఎక్కడపడితే అక్కడ భారీ వాహనాలను నిలిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఎస్.రవి అన్నారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ రహదారికి దూరంగా ప్రమాదాలు జరగని ప్రాంతాల్లో మాత్రమే వాహనాలను నిలపాలని సూచించారు. వాహనాలను ఇష్టారాజ్యంగా నిలపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. హెచ్చరిక బోర్డులు, ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లు వద్ద వాహనాలను నిలపరాదని సూచించారు.

సమస్యల పరిష్కారానికే 'గడప గడపకు'



గంట్యాడ: బుడతానపల్లిలో మహిళకు పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య



శృంగవరపుకోట: ఎస్.కోటలో మహిళకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

- 'గడప గడపకు మన ప్రభుత్వం' లో ఎమ్మెల్యేలు అప్పలనరసయ్య, కడుబండి

గంట్యాడ: క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో గడప గడపకూ వెళుతున్నామని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మండలంలోని బుడతానపల్లి గ్రామంలో మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. మండల, స్థాని క ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఈ నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో సంక్షేమ పథకాల ద్వారా ప్రతీ కుటుంబానికి కలిగిన లబ్ధిని ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ కాలనీలో సీసీ కాలువలు, సీసీ రోడ్లు నిర్మించాలని కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ పనులకు ప్రతిపా దనలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ జేఈ కృష్ణమూ ర్తిని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయాన్నే ఇంటి వద్ద కే వలంటీర్లు వచ్చి లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు అందిస్తు న్నారని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీఇళ్లు మంజూరు చేశామని, గ్రామ సచివాలయాల ద్వారా 500కు పైగా ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని చెప్పారు. ఎంపీపీ పీరుబండి హైమావతి, జెడ్పీటీసీ వర్రి నరసింహమూ ర్తి, జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు, సర్పంచ్ అలమండ వాణి, ఎంపీటీసీ వర్రి అర్జునమ్మ, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రంధి రాము, నాయకులు నారాయణమూర్తిరాజు, లచ్చిరెడ్డి కృష్ణ, పి.నారాయణమూర్తి, కిలపర్తి అప్పలనాయుడు, కోడెల ముత్యాలనాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో సంతోషమే సీఎం జగన్ లక్ష్యం

శృంగవరపుకోట: ప్రతీ కుటుంబంలో సంతోషం నింపడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు చెప్పారు. ఎస్.కోట పట్టణంలోని సచివాలయం-3 పరిధిలో మంగళవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గడప గడపకూ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను,ఆ పథకాల ద్వారా నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో కలిగిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజారంజక పాలనకు అసలైన నిర్వచనం చెప్పింది సీఎం జగన్ అని, నేడు ఎమ్మెల్యేలు నేరుగా ప్రతి ఇంటికీ వెళ్తూ సమస్యలు అడిగి తెలుసుకుని సకాలంలో పరిష్కరిస్తున్నారని చెప్పారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పథకాలు అందించడం కోసం 'జగనన్న సురక్ష' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మోపాడ కుమార్, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, స్టేట్ ఫోక్ అకాడమీ డైరెక్టర్ వాకాడ రాంబాబు, కొత్తవలస మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షుడు షేక్‌రహ్మాన్, పోతనాపల్లి సర్పంచ్ కె.వెంకటరావు, జేసీఎస్ ఇన్‌చార్జ్ వి.సతీష్, పుణ్యగిరి ట్రస్ట్ చైర్మన్ పి.రామకృష్ణ, వార్డు సభ్యులు మజ్జి శేఖర్, కె.భారతి, కె.ఈశ్వరి, చింతల సత్యవతి, గనివాడ సత్యవతి, బి.ఎర్రమ్మ, ఆవాల కృష్ణ, రంధి అనంత్, డి.పార్వతి, మోపాడ కోటి పాల్గొన్నారు.

పక్కాగా 'జగనన్న సురక్ష' సర్వే



దత్తిరాజేరు: మాట్లాడుతున్న జెడ్పీటీసీ రాజేశ్వరి



చీపురుపల్లిరూరల్: అలజంగిలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇప్పిలి అనంతం



బొండపల్లి: మాట్లాడుతున్న జేసీఎస్ కన్వీనర్ రఘు

బొండపల్లి: అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి పథకాలు మంజూరు చేసేందుకు, ప్రజలకు అవసరమైన 11 రకాల ధ్రువపత్రాలు అందించేందుకు ప్రతీ గ్రామంలో 'జగనన్న సురక్ష' సర్వేను వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు పక్కాగా నిర్వహించాలని ఎంపీపీ చల్లా చలంనాయుడు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లతో మంగళవారం ఆయన సమీక్షా నిర్వహించారు. అర్హత ఉండి పథకాలు అందని వారిని గుర్తించి వారి వివరాలను ఆన్‌లైన్ చేసి పథకాలు అందించాలన్నారు. జెడ్పీటీసీ రాపాక సూర్యప్రకాశరావు, ఎంపీడీఓ వై.వి.రాజేంద్రప్రసాద్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే రాచకిండాం గ్రామంలో వలంటీర్లు, గృహ సారథు లకు 'జగనన్న సురక్ష'పై మండల జేసీఎస్ కన్వీనర్ పల్లి రఘు అవగాహన కల్పించారు. ఎంఎల్ఓ జి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ధ్రువపత్రాలు

చీపురుపల్లిరూరల్: ప్రజలకు అవసరమైన 11రకాల ధ్రువపత్రాలు ఇంటి వద్దకే అందించడంతో పాటు పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహిస్తోందని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసులనాయుడు, బెల్లాన వంశీకృష్ణ తెలిపారు. మెట్టపల్లి,అలజంగి పంచాయతీల్లో 'జగనన్న సురక్ష'పై వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లకు అవగాహన కల్పించారు. స్థానిక నాయకులు చందక గురునాయుడు, మీసాల ఈశ్వరరావు, రఘుమండ త్రినాథ్, రేవల్ల సత్తిబాబు, బవిరి రవిశంకర్, పతివాడ రాజారావు, గెరిడి రామదాసు,ఇప్పిలి తిరుమల,సువ్వాడ అప్పలనాయుడు పాల్గొన్నారు.

మరింత మంచి చేయాలనే..

దత్తిరాజేరు: ప్రజలకు మరింత మంచి చేయాలనే ఉద్దేశంతో 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీ సీ రౌతు రాజేశ్వరి తెలిపారు. పెదకాద గ్రామ సచివాలయంలో వలంటీర్లు, గృహ సారథులకు మంగళవారం అవగాహన కల్పించారు. వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు, ఎంపీటీసీ సత్యం , జేసీఎస్ కన్వీనర్ ఫణీంద్రుడు, ఉప సర్పంచ్ సామిరెడ్డి ఈశ్వరరావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

బీమా చెక్కు అందజేత



మృతుడి భార్యకు చెక్‌ను అందజేస్తున్న ఏపీ జీవీబీ అధికారులు

దత్తిరాజేరు: ఎం.లింగాలవలసకు చెందిన మంత్రి కృష్ణమూర్తి కొద్ది నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఏపీ గ్రామీణ వికాస బ్యాంకు(జీవీబీ)లో ఆయనకు ఖాతా ఉండడంతో పాటు ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి పాలసీ ప్రీమియం చెల్లించడంతో బీమా వర్తించింది. మృతుడి భార్య గౌరికి రూ.2లక్షల చెక్కును గర్భాం ఏపీ జీవీబీ జనరల్ మేనేజర్ సూర్యనారాయణ మంగళవారం అందజేశారు. పీఎం జీవన్ జ్యోతి యోజన పథకం క్రింద సంవత్సరానికి రూ. 330 ప్రీమియం చెల్లిస్తే బీమా వర్తిస్తుందని చెప్పారు. ఎంపీటీసీ అలజింగి అప్పలనాయుడు,మాజీ సర్పంచ్ మజ్జి అప్పలనాయుడు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రవాణా చార్జీలపై విచారణ

జామి: 2021 ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన రవాణా ఖర్చులపై ఏఓ కిరణ్‌కుమార్, సీఎస్‌డీటీ జయలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక సచివాలయంలో మంగళవారం విచారణ చేపట్టారు. వారు మాట్లాడుతూ లోకల్ మిల్లులకు ధాన్యం పంపించిన రైతుల జాబితాను పరిశీలించామని, జాబితాలో రైతుపేరు, ధాన్యం పంపించిన మిల్లు, పరిమాణం తదితర వివరాలు ఉన్నాయన్నారు. రైతులు సరిచూసుకుని సంతకాలు చేయాలని కోరారు. మండలంల అన్నిరైతు భరోసా కేంద్రాల్లో విచారణ జరిపి 2,3 రోజుల్లో జిల్లా పౌరసరఫరాల అధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు చెప్పారు.

విద్యారంగానికి పెద్దపీట



చీపురుపల్లిరూరల్: గరివిడి మండలం తాటిగూడ ఉన్నత పాఠశాల పేరెంట్స్ సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ అధ్యక్షుడు యడ్ల అప్పారావు

చీపురుపల్లిరూరల్: విద్యారంగానికి ప్రభుత్వ పెద్దపీట వేస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. చీపురుపల్లి మండలంలోని రామలింగాపురం ప్రాథమికోన్నత, గరివిడి మండలంలోని అర్తమూరు ప్రాథమిక, తాటిగూడ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. పేద పిల్లల చదువుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. చీపురుపల్లి మండల నాయకుడు ఇప్పిలి అనంతం, అర్తమూరు సర్పంచ్ పొన్నాడ కుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు యడ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా సౌకర్యాలు

గంట్యాడ: కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు ఉన్నాయని ఎంపీపీ పీరుబండి హైమావతి అన్నారు. రామవరం ఉన్నత పాఠశాలలో అమ్మ ఒడి, నూతన విద్యావిధానంపై తల్లిదండ్రుల కమిటీ సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖలు మార్చేసిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి కనబరుస్తున్నారని చెప్పారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజే విద్యార్థులకు పుస్తకాలు, బూట్లు, బెల్టు, యూనిఫాంతో కూడిన కిట్టును అందించామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, హెచ్ఎం యశోద తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన

శృంగవరపుకోట: విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ ఈనెల 30న విద్యుత్ శాఖ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించాలని అఖిలపక్షం నేతలు తీర్మానించారు. స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో సీపీఐ, జనసేన, కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నేతలు మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. సీపీఐ నేత కామేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు భారంతో ప్రజానీకం అవస్థలు పడుతున్నారని, ప్రజలను ఇబ్బందుల నుంచి బయట పడేసేందుకు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని చెప్పారు. నానిగిరి రమణాజీ, ఒబ్బిన సన్యాసినాయుడు, కాండ్రేగుల ప్రసాద్, మద్ది కృష్ణ, హెచ్.నానాజీ, వసంత సత్యారావు, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు



అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాజేష్

వేపాడ: యువత, విద్యార్థులు జీవితాన్ని నాశనం చేసే మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాల జోలికి పోవద్దని వల్లంపూడి ఎస్ఐ ఎస్.రాజేష్ సూచించారు. డ్రగ్స్ వినియోగంతో కలిగే అనర్థాలపై మండల కేంద్రంలో మంగళవారం అవగాహన కల్పించారు. పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

ప్రతి పీహెచ్‌సీలోనూ ప్రసవాలు చేయాలి



గంట్యాడ: పెదమజ్జిపాలెం పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ భాస్కరరావు

గంట్యాడ: ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో ప్రసవాలు చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు అన్నారు. మండలంలోని పెదమజ్జి పాలెం పీహెచ్‌సీలో మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. ముందుగా రికార్డులు, ప్రసవాల గది, ఫార్మసీ, ల్యాబొరేటరీని పరిశీలించారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంపై ఆశ కార్య కర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్ హెచ్‌పీలు ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించే ముందు రోజు గ్రామాల్లో దండోరా వేయించాలని, స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని వైద్యాధికారులు అఫ్రూజా సుల్తానా, సత్యరాజ్, సత్యారావును ఆదేశించారు. గ్రామాల్లో లెప్రసీ సర్వేలో వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి, వారికి నిర్ధారణ పరీక్షలు చేయాలన్నారు.

మెరుగైన వైద్య సేవలందించండి

వేపాడ: పీహెచ్‌సీలో రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి (డీఎంహెచ్ఓ) భాస్కరరావు సూచించారు. బొద్దాం పీహెచ్‌సీలో మంగళ వారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ల్యాబ్, మందుల స్టాకును, రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని వైద్యాధికారి సతీష్‌కుమార్, హెచ్ఎస్ పి.ఎస్.ఆర్.మూర్తి హెచ్ఏలు దాలినాయుడు, వెంకటరావు, శేఖర్ డీఎంహెచ్ఓ వెంట ఉన్నారు.

మెరుగైన వైద్యసేవలే లక్ష్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

శృంగవరపుకోట: ప్రజారోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, ఆయన లక్ష్యాలకు అనుగుణంగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు స్థానిక ఏరియా ఆస్పత్రి వైద్యులను కోరారు. డీసీహెచ్ఎస్ బి.గౌరీశంకర్‌తో కలిసి ఏరియా ఆస్పత్రిని మంగళవారం సందర్శించారు ఆరోగ్యశ్రీ వార్డు, సాధారణ వార్డుల్లో రోగులను కలిసి వైద్యసేవలు,భోజనాలు, ఇతర సదుపాయాలపై ఆరా తీశారు. అనంతరం ఆస్పత్రి సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానంగా ప్రభుత్వ ఆస్పత్రిపై ఆధారపడే వారు పేద, మధ్యతరగతి వర్గాలవారేనని, వారికి నమ్మకం, భరోసా ఇచ్చేలా సేవలందించాలని అన్నారు. ఆస్పత్రిలో రూ.20కోట్లతో అధునాతన భవనాల నిర్మాణం జరుగుతోందని, త్వరలోనే ఒక భవన నిర్మాణం పూర్తవుతుందని, మిగిలిన భవనాలు డిసెంబర్ నాటికి అందుబాటులోకి వస్తాయని చెప్పారు. రూ.40లక్షలతో ఎన్ఏఎస్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నీల, వైద్యులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



కరకవలస ఇందిరమ్మ కాలనీకి వేసిన గ్రావెల్ రోడ్డును పరిశీలిస్తున్న ఎంపీపీ హైమావతి, జైహింద్‌కుమార్

గంట్యాడ: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని ఎంపీపీ పీరుబండి హైమావతి తెలిపారు. మండలంలోని రామవరం పంచాయతీ పరిధి కరకవలస ఇందిరమ్మ కాలనీలో మంగళవారం ఆమె పర్యటించారు. సీసీ రోడ్లు, కాలువలు నిర్మించాలని, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు ఎంపీపీని కోరగా...ఆమె స్పందిస్తూ సమస్యలన్నంటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాలనీ వాసులతో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ మండల పరిషత్, జిల్లా పరిషత్ నిధులతో అయ్యన్నపేట బీటీ రోడ్డు నుంచి కాలనీకి రూ. 6.05 లక్షలు వెచ్చించి గ్రావెల్ రోడ్డు వేయించామని తెలిపారు. విద్యుత్ లైట్లు కూడా ఏర్పాటు చేశామని, ఇంకా అవసరమైన చోట ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సహకారంతో కాలనీలో అన్ని వసతులు కల్పించి, అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే తాగు నీటి సదుపాయం కల్పిస్తామని, సీసీ రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. సుమారు 200 కుటుంబాలు వారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నారని, వీరి హౌస్ హోల్డ్ మ్యాపింగ్ వేరే ప్రాంతాల్లో జరిగిందని వివరించారు. అక్కడ మ్యాపింగ్ తొలగించి ఇక్కడ చేయాలని ఎంపీడీఓ ద్వారా డీపీఓకు ప్రతిపాదనలు పంపించామని చెప్పారు. త్వరలోనే ఈ సమస్య కూడా పరిష్కారం అవుతుందని వివరించారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, నాయకులు భూషణ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వ సభ్య సమావేశం

గజపతినగరం: ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కిశోర్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. పాత మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, స్థానిక ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ పి.సురేష్ బాబు అతిథులు గా హాజరవుతారని పేర్కొన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల అధికారులు హాజరు కావాలని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం



వేపాడ: దబ్బిరాజుపేటలో మధ్యాహ్న భోజనం రుచి చూస్తున్న ఎంఈఓ బాలభాస్కరరావు



గుర్ల: కెల్ల హైస్కూల్‌లో విద్యార్థులకు భోజనాలు వడ్డిస్తున్న సర్పంచ్ పైడిరాజు, నాయకులు

వేపాడ: దబ్బిరాజుపేట ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ బాలభాస్కరరావు మంగళవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనాలను పరిశీలించారు. విద్యార్థులకు 'జగనన్న గోరుముద్ద' పథకంలో భాగంగా మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని వంట నిర్వాహకులకు సూచించారు. అనంతరం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ అమ్మఒడి నగదును విద్యార్థుల తల్లుల ఖాతాలో ప్రభుత్వం బుధవారం జమచేస్తుందని చెప్పారు.

మెనూ పాటించాలి అందించాలి

గుర్ల: విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని వంట నిర్వాహకులకు కెల్ల సర్పంచ్ కెల్ల పైడిరాజు, వైస్ సర్పంచ్ కొంచాడ ఈశ్వరరావు సూచించారు. కెల్ల హైస్కూల్‌లో మధ్యాహ్న భోజనాలను మంగళవారం వారు పరిశీలించారు. అనంతరం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు.